

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి,మందులు, కండ్ల అద్దాలు, అవసరమైన వారికి శాస్త్ర చికిత్సకు సిఫారసు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చంద్రకళ, మండల తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి,రామచంద్రారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, జనార్దన్ గౌడ్, శ్రీహరి,కృష్ణగౌడ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 గురువారం 26 జనవరి 2023

ఉద్యోగులు స్ఫూర్తితో పనిచేయాలి: ఎస్పీ

మహబూబ్ నగర్: ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ శాఖలో పనిచేస్తూ ఉద్యోగ ధర్మంతో పథకాలు అందుకున్న వారు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లాపోలీస్ కార్యాలయంలో ఉత్తమ సేవలకు పథకాలు అందుకున్న వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా మహబూబ్ నగర్ జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పథకాలు మంజూరు చేసిందన్నారు. జిల్లాకు 32 అధికారులకు పోలీస్ సేవాపతకం, 5 అధికారులకు ఉత్కృష్ట సేవాపతకం, 4 అధికారులకు అతి ఉత్కృష్ట సేవాపథకాలు వచ్చినట్లు తెలిపారు. ఏఆర్ డీఎస్పీ, టి.శ్రీనివాసులు, ఎస్ఐలు పెంటోజీ, యాదయ్య, ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, మల్లయ్య, శ్రీనివాసులు, తుల్జారాం తదితరులు పాల్గొన్నారు.

హక్కులు హారీ

- ఏడు దశాబ్దాలైనా అణగారిన వర్గాలకు అందని రాజ్యాంగ ఫలాలు
- మహిళలు, చిన్నారులకు తప్పని ఇబ్బందులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దక్కని ప్రాధాన్యత
- హక్కులను అడిగితే అణిచివేత
- నేడు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు శతాబ్దాలైనా అణగారిన వర్గాలు అణిచివేతకు గురైతునే ఉన్నారు. వారికి దక్కాల్సిన రాజ్యంగఫలాలు నేటికీ అందడంలేదు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హక్కులను అడిగితే దాడులకు పాల్పడుతున్నారు. చిన్నారులు, మహిళలకు ప్రాణరక్షణ కరువైంది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఏడు శతాబ్దాలైనా నేటికీ కనీస ప్రాథమిక హక్కులైనా దక్కకపోవడంపై మహిళలు మేథావులు వృద్ధులు, యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యంత వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు భద్రత కరువైంది. పాలమూరులాంటి వెనుకబడిన జిల్లాలో ఆది వాసీలు, లంబాడీలు, చెంచుల పరిస్థితి దయనీయంగా ఉంది. రాజ్యాంగ ఫలాలు దక్కని పేదలు పాలమూరు జిల్లాలో అభివృద్ధికి దూరంగా ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు చెంచులు రాజ్యాంగపరంగా రావాల్సిన ఫలాలు వీరికి చేరడం లేదు. హక్కులు అడిగిన వారిని అనచడమేగాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధమన కాండకు పాల్పడుతున్నాయి. ప్రాధాన్యతగా వెనుకబడిన వారికి చేయూత నంది వ్వాల్సి ఉంది. తెలంగాణలోని అత్యంత దయనీయంగా వెనుకబడిన ఆదివా సి చెంచులకు కూడు, గూడు, నీడ కరువైంది. వీరికోసం ఎటువంటి సంక్షేమ పథ కాలు అమలు చేసినా పూర్తిస్థాయిలో వారికి చేరడం లేదు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాజ్యాంగ ఫలాలకు దూరంగా ఉంటున్నారు. మహిళలు, చిన్నారులు వేధింపులకు గురవుతున్నారు. వారం రోజులక్రితం మా ర్కండేయులు గిప్టు ఎప్పటిలోగా పూర్తిచేస్తారని ప్రశ్నించిన ఓ గిరిజన రైతుపై హ త్యాయత్నానికి పాల్పడ్డారంటే హక్కులు ఏ విధంగా హరించుకుపోతున్నాయో మనకు తెలుస్తుంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కుల, మత వైషమ్యాలు పెట్రేగి పోతున్నాయి. నిరు ద్యోగుల హక్కులకోసం రోడ్డు ఎక్కితే పోలీసుల వేధింపులు కేసులతో ఇబ్బం దులు పడుతున్నారు. భారత గణతంత్ర దినోత్సవాలు ఎన్ని జరుపుకున్న రాజ్యాంగ ఫలా లూ మాత్రం పేదలకు దక్కడం లేదు. ప్రధానంగా మహిళల హత్యలు కొనసా గు తున్నాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని పోలీస్‌స్టేషన్లో కేసు లుపెడితే రక్షణ ఇవ్వడం లేదు. కులమతం పేరా దూషించినా రక్షించే నాథుడే లేడు. గణతంత్ర దినోత్సవాల రోజూ అధికారులు మొదలుకొని నాయకుల దాకా హక్కుల గురించి మాట్లాడతారు. వేడుకల ముగియగానే ఉసేతీయరు. వేదికల నెక్కి హక్కుల కోసం మాట్లాడడం కాదు. హక్కులు సామాజిక న్యాయం కోసం రా జ్యాంగం అమలుచేసి బడుగు బలహీనవర్గాల వారికీ న్యాయం చేయాల్సిన అవ సరం ఎంతైనా ఉంది.

రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాలి



భారతదేశంలాంటి ప్రజాస్వామ్య దేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మహత్తరమైనది. మనం చేయాల్సిందల్లా రాజ్యాంగాన్ని పటిష్టంగా అమ లు చేయడమే. అప్పుడే స్వతంత్ర్యం ఫలాలు అందడమే కాక రాజ్యాంగ లక్ష్యం నెరవేరుతుంది.

– జెడ్పీ వైస్‌చైర్మన్, బాలాజీ సింగ్

రాజ్యాంగం అమలు చేయాలి



గణతంత్ర దినోత్సవ వేడుకల సాక్షిగా మనదేశంలో రాజ్యాంగం సక్రమంగా అమలు చేయాలి. భారత రాజ్యాంగా న్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించారు. అన్నివర్గాల వారికీ సమన్యాయం చేశారు. నాయ కులు మాత్రం రాజ్యాంగాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. రాజ్యాంగం అమలు చేసి బడుగు బలహీనవర్గాల వారికీ సమన్యాయం చేయాలి.

– ఐక్యతఫౌండేషన్ చైర్మన్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అసమానతలు పాలకుల వైఫల్యం



దేశంలో అసమానతలు పాల కుల వైఫల్యంతోనే ఉన్నా యి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రా జ్యాంగం వైఫల్యం కాలేదు. పాల కులే వైఫల్యం చెందారు. అధికా రంకోసం కుల మతాలను ముం దు పెట్టి విద్వేషాలు చిచ్చురేపు తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తు.చ తప్పకుండా అమలు చేయాలి.

-సీపీఎం జిల్లా కార్యదర్శి, ఎండీ జబ్బార్, వనపర్తి

శాంతిభద్రతల పరిరక్షణకోసం పోలీసుశాఖ కృషి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

శాంతి భద్రత పరిరక్షణకై పోలీస్ శాఖ కృషి ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర డీజీపీ అంజన్ కుమార్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం డీజీపీ శాంతిభద్రతల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ లోని అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో పని చేయడం వలన నేరాల నిరోధన, నేర పరిశోధన ద్వారా శాంతి భద్రతలు పరిరక్షిస్తున్నామని వారు తెలిపారు. న్యాయస్థానాలలో శిక్షల ఖరారుతో పాటుగా పోలీస్ కార్యాలయాల ఆధునీకరణను పూర్తి చేసుకోగలిగామని వారు అన్నారు.. వివిధ సందర్భాలలో మన రాష్ట్ర పోలీసుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం కూడా సిబ్బంది ఘనతగా డి.జి.పి. గారు పేర్కొన్నారు.ఈ కాన్ఫరెన్స్ నందు జోగులాంబ జోన్ డి.ఐ.జి, శ్రీ ఎల్.ఎస్. చౌహన్, గారు మరియు జిల్లా ఎస్.పి శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పి. గారు జిల్లాకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. నేరాల నిరోధనకు నిరంతర కృషి చేస్తూ, నేరస్థులకు తగు శిక్ష పడేందుకు దర్యాప్తులో ఆధునిక పరిజ్ఞాన వినియోగిస్తున్నట్లు వివరించారు. పోలీసు స్టేషన్ల నిర్వహణలో అధికారులు, సిబ్బందికి నిరంతరం శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్.పి. శ్రీ ఎ.రాములు, డి.ఎస్.పి.లు మహేష్, ఆదినారాయణ, రమణారెడ్డి, మధు, లక్ష్మణ్, శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం డీఈవో రవీందర్ చేతుల మీదుగా ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ విజయ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎనిమిది గొర్రెల చోరీ

నవతెలంగాణ- మిడ్జిల్

మండకేంద్రానికి చెందిన నాగయ్యకు చెందిన 8 గోర్లు మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వాహనం తీసుకొచ్చి తీసుకెళ్లారని బాధ్యుడు నాగయ్య తెలిపారు. గోర్లు తీసుకెళ్తుండగా వెంబడించగా వాహనం తప్పించుకొని పోయారని వెంటనే చుట్టుపక్కల వారికి సమాచారం అందించిన దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్‌లాల్ నాయక్ తెలిపారు.

ప్రభుత్వ పథకాల అమలుపై నాబార్డు బృందం సంతృప్తి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో వివిధ పథకాల అమలుపై నాబార్డు బృందం సంతృప్తి వ్యక్తం చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ముంబై నుండి వచ్చిన నాబార్డు బృందం బుధవారం జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలిపారు. ముఖ్యంగా ఫార్మర్స్ ప్రొడ్యూజింగ్ ఆర్గనైజేషన్‌లు, అదేవిధంగా నాన్ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లు, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న మిల్లెట్ యూనిట్, సీతాఫల్ యూనిట్‌తో పాటు ఇతర కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. డీ ఆర్‌డీవో యాదయ్య, ముంబై నుండి వచ్చిన నాబార్డ్ బృందంలో డీన్ రీసెర్చ్ వైశాలి పాటిల్, అసోసియేట్ ప్రొఫెసర్ ప్రవీణ్, రీసెర్చ్ ఫెలో దీపక్ ఉన్నారు.

ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా

నవ తెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో కడుమూరు వీరారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బుధవారం మృతుడి కుటుంబీకులను పరామర్శించి తన వంతు సహాయంగా రూ. 5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యేతోపాటు పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి, గోపాల్ రెడ్డి, కిష్టయ్య, ఉన్నారు.

విద్యార్థులుచదువుల్లో రాణించాలి

మహమ్మదాబాద్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నతస్థాయికి చేరుకుంటారని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నంచర్ల, జూలపల్లి, కొమిరెడ్డిపల్లి, మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర, బాలికల పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు బీఎమ్ఆర్ ఫౌండేషన్ అధినేత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాటలు శ్రద్ధతో వినాలని సూచించారు. విద్యార్థులకు జీవితంలో పదో తరగతి కీలకమని విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్సి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, రైతుకు సమన్వయ కమిటీ అధ్యక్షులు గిర్ధర్ రెడ్డి, పార్వతమ్మ రాజేశ్వర్, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదుపై అవగాహన

బాలానగర్: బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటరు విలువను తెలియజేస్తూ గ్రామ పురవీధుల గుండా విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఓటర్లుగా భారత పౌరులకు ఉన్న హక్కులు, బాధ్యతల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత ప్రజాప్రతినిధుల నాయకులు ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు. తహసిల్దార్ రాంబాయి, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింహులు, ఉప తహసిల్దార్ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంచి పాలనకు ఓటు ఒక ఆయుధం

- కలెక్టర్ వెంకట్రావు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భారత రాజ్యాంగ పరిపాలనలో ప్రజలకు నచ్చిన మంచి పాల కులను ఎన్నుకోవడానికి ఓటు ఒక ఆయుధమని కలెక్టర్ వెంకట్రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాలకొండ నుండి జిల్లా పరిషత్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకటరావు జెండా ఊపి ప్రారంభించిపై పట్టణంలో ఓటర్లకు అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం రూపొందించిన "మైన్ భారత్ హూన్" అనే పాటను కార్యక్రమం ప్రారంభించారు. ఓటర్ ఒక ప్రాధాన్యతను గుర్తిస్తూ అందరూ ప్రతిజ్ఞ చేశారు. మధ్యాహ్నం అనంతరం ఓటర్లైన సీనియర్ సిటిజన్లకు సన్మానం చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని జూనియర్, సీనియర్ విభాగాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మన రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో 5 సంవత్సరాలకు ఒకసారి మనకు నచ్చిన పాలకులను ఓటు హక్కు ద్వారా ఎన్నుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ ఓటు హక్కు వినియోగించుకునే హక్కు అవకాశం రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇటీవల ఎన్నికల కమిషన్ ఓటర్కు ఆధార్ను అనుసంధానం చేసే చేయడం ద్వారా ఎలక్షన్‌లో తప్పులు జరగకుండా సజావుగా సాగడానికి అవకాశం ఏర్ప డిందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధిగా ఓటు యొక్క ప్రాధా న్యతను గుర్తించి నడుచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ -మిడ్జిల్

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటుచేసి గిరిజన అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సర్పంచ్ భాస్కర్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఈదుల బాయి తండాలో కంటి వెలుగు పథకాన్ని డాక్టర్ మణి ప్రియ కృష్ణకుమార్ ఎంపీడీవో సాయి లక్ష్మి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంధత్వ నివారణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు తీసుకువచ్చారని, ఉచితంగానే కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ కుమార్ హెల్త్ సెంట్లు దేవయ్య, జంగయ్య, వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎంలు జ్యోతి, నీలమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

కార్యకర్తలకు అండగా ఉంటా

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ - మిడ్జిల్

కార్యకర్తలకు ఈ ఆపద వచ్చిన అండగా ఉంటానని కార్యకర్తలు ఎవరూ కూడా అధైర్య పడవద్దని టీపీసీసీ కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెలుగోముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శంకర్ భార్య అనురాగాని గురికావడంతో జడ్చర్ల ఆసుపత్రిలో ఆయన పరామర్శించారు. ఆపద వచ్చినప్పుడు అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

జాతీయ ఓటర్ దినోత్సవం పై ర్యాలీ

నవతెలంగాణ- హన్వాడ

హన్వాడ మండలంలో 13వ జాతీయ ఓటర్ దినోత్సవం పై విద్యార్థులతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మండల తాసిల్దార్ బక్క శ్రీనివాసులు రెవెన్యూ సిబ్బంది విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు అనేది ప్రతి ఒక్కరికి అవసరమని దీనిని గుర్తించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

నవ తెలంగాణ- మిడ్జిల్

ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఇచ్చిన బలమైన ఆయుధం ఓటు అని ఆ ఓటు ద్వారా మంచి నాయకులను పాలకులుగా నిలబెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డబ్బుకు మద్యానికి కుల మతాలకు ఓటు వేయరాదని తాసిల్దార్ రాజు రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి ఓటును నిజాయి తీపరులకు వేయాలని ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని ఓటు నమోదు చేసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లక్ష్మి ,ఎం పి ఓ అనురాధ ,మండల మండల ఆర్ఐ రామాంజనేయులు, హెచ్ఎం రవికుమార్, ప్రిన్సిపల్ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి సాయన్న మండల శాఖ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో..



తెలంగాణ పోలీసులు ప్రజల రక్షణ ప్రధాన ధ్యేయం

వనపర్తి రూరల్ : బుధవారం డీజీపీ కార్యాలయం నుంచి పోలీసు ఉన్నతాధికారులు, పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు ప్రజల రక్షణ ప్రధాన ధ్యేయంగా పనిచేయాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సంఖ్య తగ్గేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఫోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు ప్రజలను సమన్వయం చేస్తూ ముందుకు సాగాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫంక్షన ల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులను ఆదేశించారు. వనపర్తి జిల్లాలో నేరాలను నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ , డీఎస్పీ ఆనంద్ రెడ్డి , సీసీఎస్సీఐ శ్రీనివాసచారి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై జెలంధర్ రెడ్డి , డీసీఆర్బీ ఎస్ ఐ రాము, కానిస్టేబుల్ ఈశ్వర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ఆత్మకూరు : మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి అతని అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆత్మకూరు మండల అధ్యక్షుడు పరమేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాదులోని రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, వాకిటి శ్రీహరి , నాగరాజు గౌడ్, నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్‌గౌడ్ , మొబైల్ ఖాజా , చాంద్ పాషా, అమరచింత అధ్యక్షులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు విజయవంతం : కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన "కంటి వెలుగు" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని, అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పాత్రికేయులకు ఏర్పాటు చేసిన "ప్రత్యేక కంటి వెలుగు" కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు 20 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించటం జరిగిందని, 3100 అద్దాలను అందించామని, దాదాపు 400 మందికి ప్రిస్క్రిప్షన్ అందించామని వివరించారు. పాత్రికేయులు కంటివెలుగు కార్యక్ర మానికి పెద్ద ఎత్తున హాజరైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాఅదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.రవిశంకర్, ఏ.ఓ.సాయినాథ్ రెడ్డి, డీపీఆర్ఓ రషీద్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టుకు స్థల పరిశీలన

వనపర్తి : వనపర్తి జిల్లా కోర్టుకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని బుధవారం ఆర్కిటెక్చర్ అధికారి ఇంతియాజ్, రోడ్లు భవనాల శాఖ అధికారులు దానయ్య, ఏఈలు బుధవారం పరిశీలించారు. జిల్లా కోర్టు నూతన భవనం కోసం గతంలో ప్రభుత్వం 200 సర్వే నెంబర్లో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అందులో నూతన కోర్టు భవన నిర్మాణం చేపట్టే ప్రక్రియలో భాగంగా బుధవారం స్థలాన్ని అధికారులు పరిశీలించారు. నూతన కలెక్టరేట్ సమీపంలోని ఆ స్థలాన్ని పరిశీలించి, భవనాలకు సంబంధి ంచిన నమూనా, స్థలం అనుకూలత, పరిసర ప్రాంతాలపై అధికారులు పరిశీలించారు.అనంతరం ప్రభుత్వానికి, హైకోర్టుకి నివేదికను సమర్పించ నున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్, న్యాయవాది విజయభాస్కర్, పీపీ చంద్రశేఖర రావు ,ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవ తెలంగాణ- కొత్తకోట

గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తకోటలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తకోట పట్టణంలోని మదర్ థెరిస్సా జంక్షన్ సమీపంలో గుర్తి తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందిన వ్యక్తిపై రహదారి గుండా వెళ్లే వాహనాలు వెళ్లడంతో మృతదేహం గుర్తుపట్టలేనంతగా చితికిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ట్రాక్టర్ కిందపడి బాలిక మృతి

నవతెలంగాణ- ఆత్మకూర్

ట్రాక్టర్ కిందపడి బాలిక(4) మృతి చెందిన సంఘటన మండలంలోని జూరాలలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరాల లాస్య(4) ఇంటి పక్కన మలవిసర్జన నిమిత్తం కూర్చొని ఉండగా అటువైపు నుంచి ట్రాక్టర్ రావడంతో అమ్మాయి భయపడి అకస్మాత్తుగా ట్రాక్టర్ కిందికి రావడంతో ట్రాక్టర్ అమ్మాయిపై నుంచి వెళ్లింది. దీంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. డ్రైవర్, ఆ స్థలంలో పక్క స్థలంలో పోగల నని ఊహించి రావడం, ఆ ప్రదేశంలో భూమి ఓటమిగా ఉండటం.. అమ్మాయి భయపడి అకస్మాత్తుగా ట్రాక్టర్ కిందకు రావడం అంతా క్షణాల్లో జరిగిపోవడంతో ఈ సంఘటన జరిగినట్లు భావిస్తున్నారు. గ్రామానికి చెందిన చిన్న నరసింహులు ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ మహేష్‌గౌడ్ తెలిపారు.

ఆగిన బస్సును ఢీకొన్న ట్రాలీ ఆటో

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జమ్మి చెట్టు దగ్గర ఆగి ఉన్న బస్సును వెనకనుంచి ట్రాలీ ఆటో ఢీ కొట్టిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి వనపర్తికి వస్తున్న బస్సును వెనక నుంచి వస్తున్నటువంటి ఆటో వెనకనుంచి వచ్చి ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఆటో లోపల డ్రైవర్ ప్రక్కల కూర్చున్నటువంటి వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఎవరికి కూడా ఎటువంటి పెద్ద గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

ఆకస్మీకంగా పారిశుద్ధ్య కార్మికుడు మృతి

పానగల్ : పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లిలో ఆకస్మీకంగా పారిశుద్ధ్య కార్మికుడు దళిత చిన్న కురుమయ్య బుధవారం మృతి చెందాడు. కురుమయ్య భార్య పద్మ కథనం ప్రకారం .. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామాల్లో పనిచేస్తూ అకస్మకంగా నొప్పి రావడంతో సాయంత్రం సొంత ఇంటి దగ్గరనే మృతి చెందినట్లు పద్మ జరిగిన సంఘటనపై పానగల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆమె ఫిర్యాదు మేరకు పానగల్ పోలీసులు సంఘటన స్థలాలను చేరుకుని ఎస్ఐ నాగన్న జరిగిన సంఘటనపై విచారణ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని వనపర్తి ఏరియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. కార్మికులు బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా 10 లక్షలు ఆర్థిక సాయం అందించాలని తెల్ల రాళ్లపల్లి సర్పంచ్ రేణుకమ్మ , తెల్ల రాళ్లపల్లి తండా సర్పంచ్ శాంతమ్మ , గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాల్యానాయక్ డిమాండ్ చేశారు.

28న వాల్మీకి విగ్రహావిష్కరణ

అమరచింత : వాల్మీకి విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని బుధవారం వాల్మీకిలు ఆహ్వానించారు.వాల్మీకి సంఘం నాయకులు కురుమన్న, సుధాకర్ మాట్లాడుతూ. అమరచింత మండలంలోని కిష్టం పల్లి గ్రామంలో ఈ నెల 28న వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.

మార్కెట్లో అవినీతిని అరికట్టాలి : జిల్లా కార్యదర్శి

వనపర్తి : జిల్లా కేంద్రం చిట్యాల సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు జరుగుతున్న అవినీతిని అరికట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముమ్మడి పరమేశ్వరచారి డిమాండ్ చేశారు. జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ను సందర్శించారు. ఈ సందర్భంగా పరమేశ్వర చారి మాట్లాడుతూ పంటకు మద్దతు ధర లేక మార్కెట్ కమిటీ, వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరును చూస్తే రైతును నట్టేట ముంచే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రేట్ల బోర్డు ఏర్పాటు చేసి, మైక్ లో రేట్లు అనౌన్స్ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఐదురూపాయల భోజనం, తాగడానికి మంచి నీరు ఏర్పాటు చేయాలని, రైతులు పండించిన పల్లికి సరైన రేటు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి మార్కెట్లో జరుగుతున్న అవినీతి అధికారులపై చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు నారాయణ, వెంకట్ రెడ్డి, రాములు, బాలయ్య, నాగన్న, చిన్న రాములు, మల్లేష్, వెంకటయ్య, పెద్దనారాయణ పాల్గొన్నారు.

దళిత బంధు నిధులు విడుదల చేయాలి

వనపర్తి : 2022 23 బడ్జెట్లో దళిత బందు కోసం కేటాయించిన రూ. 17700 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఎదుట కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయదలచుకున్న దళిత బంధును ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా జిల్లా పాలన అధికారుల పర్యవేక్షణలో గ్రామ సభల ద్వారా అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలను ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్రకమిటీ సభ్యుడు వెంకట్ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు గంధం గట్టన్న, జిల్లా సహాయ కార్యదర్శి రాజేష్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, నరసింహ, నారాయణ, వడ్డమాను రాజు, వెంకటేష్, శాంతన్న, మల్లెప్ రవి బరిగెలమల్లేష్, ఎం. బాలకృష్ణ, ఎం. శేఖర్, చింతకుంట స్వామి, గోవర్ధనగిరి, రవి తదతరులు ఎల్గొన్నారు.

వయోజనులు ఓటు హక్కు పొందాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి

ఓటు ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి, ఓటర్‌గా పేరు నమోదు చేసేలా అధికారులు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో "13వ. జాతీయ ఓటర్ల దినోత్సవం- 2023" ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మి న్ బాషాతో కలిసి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 18ఏళ్లు పూర్తైన ప్రతిఒక్కరూ ఓటర్‌గా తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ కార్డుకు ఆధార్ నంబర్ అనుసంధానం చేయాలన్నారు. ఒక మంచి వ్యక్తిని ఎన్నుకునే హక్కు ఓటర్‌కు మాత్రమే ఉన్నదని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.ప్రజాస్వామ్య దేశాల అధ్యక్ష పాలన, ఓటు ప్రాధాన్యత గురించి వివరించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మన జిల్లాలో ఓటర్ జాబితా ప్రకారం 2 లక్షల 22 వేల 611 మంది పురుషులు, 2 లక్షల 20 వేల 183 మంది స్త్రీలు 7 మంది ట్రాన్స్ జెండర్‌లు, మొత్తం 4 లక్షల 42 వేల 801 మంది ఓటర్లుగా నమోదు చేయటం జరిగిందని ఆమె వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఫామ్ -6 (బి) పూర్తి చేసి, ఓటర్లుగా 82 శాతం పూర్తిచేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కువ ఓటర్ నమోదు చేసిన జిల్లాగా వనపర్తి నియోజకవర్గం ఉన్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తికి ఒకేచోట ఓటు కలిగి వుండాలని అన్నారు. ఎవరికైనా ఒక్కటి కంటే ఎక్కువ ప్రాంతాలలో ఓటు ఉన్నట్లైతే స్వతహాగా వారు తొలగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. గరుడ ఆప్ ద్వారా ఓటర్లు తమ ఓటును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటు ఒక ఆయుధం అని, ఒక మంచి వ్యక్తిని ఎన్నుకునే



హక్కును కలిగి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎన్.జి.ఓ.లు గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని, విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలన్నారు. ఓటర్ నమోదుకు సంవత్సరంలో 4 సార్లు అవకాశం కల్పిస్తున్నట్లు, జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1తేదీలలో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లాలోని ఓటర్ నమోదు శాతం తక్కువగా ఉన్నదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ నమోదు నిష్పత్తిని చేరుకుంటున్నామని సూచించారు. ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశిష్ సంగ్వాన్, (రెవెన్యూ) డి.వేణుగోపాల్, జిల్లా రెవెన్యూ అధికారిని పద్మావతి, జిల్లా అధికారులు, జెడ్.పి.టి.సి.లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం







నవతెలంగాణ - వనపర్తి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం అవతరించడం ఓటు హక్కు ద్వారానే సాధ్యపడిందని ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సునందిని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో డాక్టర్ సునందిని ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఓటుహక్కు ప్రాధాన్యతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాలవైస్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ల ప్రతిజ్ఞ

ఆత్మకూరు :పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఎల్ఓ , వీఆర్ఏలు కార్యాలయ సిబ్బందితో ముగ్గుల కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సింధుజ, మునిసిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవి కుమార్, కమిషనర్‌రమేష్ , మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మున్సి పల్ కౌన్సిలర్లు,పదోతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

పెద్దమందడి : అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దమందడి తహసీల్దార్ సంధ్య పేర్కొన్నారు. బుధవారం జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయం ఎదుట వీఎల్ఓలు రంగురంగులు ముగ్గులు వేసి జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సంధ్య 18ఏళ్లు పూర్తయి నూతనంగా ఓటు హక్కు వచ్చిన వారికిచ, వృద్ధులను పూలమాలలు, శాలువా లతో సన్మానించారు. తాహ సిల్దార్ సంధ్య మాట్లాడుతూ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి అన్నారు. 18ఏళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని అన్నారు. ఓటర్లు ప్రతిజ్ఞ నిర్వహి ంచారు. కార్యక్రమానికి వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి, నాయకులు కొన్నూరు శ్రీనివాస్ రెడ్డి. ఎంపీడీవో అఫ్జలుద్దిన్, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ తిరుపతయ్య , బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ దినోత్సవంపై ర్యాలీ

వీపనగండ్ల: జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులు, వివిధ శాఖల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాలఆవరణలో ఓటు హక్కు వినియోగంపై అవగాహనకు మాధురి ఎన్నికల కార్యక్రమంనిర్వహించారు.ప్రతిజ్ఞ విద్యార్థులు , అధ్యాపకులు ,సిబ్బంది , అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి , తహసీల్దార్ పాండు నాయక్, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్,వీఆర్వోలు,తహసీల్దార్ సిబ్బంది, అధ్యాపకులు,లక్ష్మీనారాయణ , ఆనంద్ , రవీందర్ ,రవీందర్‌రెడ్డి, కల్పన, సుధాకర్ , బుచ్చన్న పాల్గొన్నారు.



ఇంద్రకంటి వెంకటేష్‌కు డాక్టరేట్

నవతెలంగాణ- వీపనగండ్ల

హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఇరిగేషన్ ప్రాజెక్టు అంశాలపై పరిశోధనలు చేసినందుకు ప్రొఫెసర్ లక్ష్మీ చేతుల మీదుగా వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల పరిధిలోని సంగి నేనిపల్లి గ్రామ ఎంపీటీసీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, ఇంద్రకంటి వెంకటేష్ డాక్టరేట్‌పట్టా అందుకున్నారు. డాక్టరేట్ పట్టా అందుకోవడంపై మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

రేపు సంగినేనిపల్లిలో భూ నిర్వాసితుల సదస్సు

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండలంలోని సంగినేనిపల్లిలో శుక్రవారం భూ సదస్సు నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మేకలాంజనేయులు, ఉపాధ్యక్షులు దేవన్న, రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య, సంగినేనిపల్లిపల్లి సర్పంచ్ మౌలాలీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు . సింగోటం, గోపాల్దిన్నె ,కెనాల్‌లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాల్‌దిన్నె రిజర్వాయర్ వరకు లింకుకెనాల్‌లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం మార్కెట్‌ధరకు అనుగుణంగా చెల్లించాలన్నారు. ఎకరా రూ.20 నుంచి 30 లక్షల వరకు మార్కెట్ ధర చెల్లించడం జరుగుతుందని,అందుకు అనుగుణంగానే రైతులకు నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొర్లకుంట, వల్లభాపూర్ వల్లభాపూర్ తాండ, సంగినేనిపల్లి, వీపనగండ్ల, కల్వరాల పలు గ్రామాలలో దాదాపు 400మంది రైతులు భూములు కోల్పోయే అవకాశాలున్నాయన్నారు.సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా సంఘాల నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.మండలంలోని ఆయా గ్రామాల్లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు అధికసంఖ్యలో పాల్గొని భూ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కరపత్రాల విడుదల

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోటలోని మదర్ థెరిస్సా జంక్షన్ సమీపంలోని 44వ జాతీయ రహదారి మయూరీనగర్ రెసిడెన్షియల్ రియల్‌ఎస్టేట్ బ్రోచర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ లు పాల్గొని బ్రోచర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, పామాపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్లు అయ్యన్న, రవీందర్ రెడ్డి,పంథ్ల రాములు యాదవ్, అద్వానీ శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెంటన్న యాదవ్, వెంకటన్న గౌడ్, ఐటీఐ చైర్మన్ గంగాధర్, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, కొటేశ్వర్ రెడ్డి, శ్రీనుజి, నిర్వహకులు మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో 'కంటివెలుగు'



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని ఖానాపురం, పిన్నచెర్ల గ్రామంలో కొనసాగిన కంటివెలుగు కార్యక్రమం బుధవారం ఆత్మకూరు పట్టణంలోని రెండో వార్డులో జాతర మైదానంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, వైద్య సిబ్బంది సామ్రాజ్యలక్ష్మి, సుదర్శన్ గౌడ్ ,కంటి వైద్యులు, ఆశకార్యకర్తలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన లక్ష్మీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నవ తెలంగాణ - కొత్తకోట

మండలంలోని అమడబాకుల గ్రామంలోని స్వయంభూ కల్యాణ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం ధ్వజారోహణం, భేరిపూజ, దేవతహ్వాన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గురువారం హెూమం,బలిహారణం, కల్యాణోత్సవం,శుక్రవారం బలిహారణం,ప్రభోత్సవం,శనివారం హెూమం, బలిహారణం,రథోత్సవం, ఆదివారం ఊరేగింపు, దొపొస్తవం, సోమవారం హెూమం,బలిహారణం,పూర్ణాహుతి,తీర్థవరి చక్రస్నానం, దేవత ఉద్వాసనం, ధ్వజారోహణ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ అధ్యక్షుడు మందడి కృష్ణయ్య తెలిపారు. వారంరోజుల పాటు జాతర జరుగుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

నేటి ర్యాలీని జయప్రదం చేయండి : జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి

వనపర్తి : కేంద్ర ప్రభుత్వ హామీల అమలు కోసం గురువారం జిల్లాకేంద్రంలో జరిగే ట్రాక్టర్స్, వాహనాల ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాల యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష లు మాట్లాడుతూ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయడం లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు చేయా లని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని కోరారు. విద్యుత్ చట్ట సవరణరద్దు చేయాలని, ఇం దుకు నిరసనగా వనపర్తి జిల్లా కేంద్రంలో గురు వారం ఉదయం11 గంటలకుఅంబేద్కర్ చౌరస్తా నుంచి మరికుంట పాలకేంద్రం వరకు ట్రాక్టర్స్, వాహనాలు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలి పారు. రైతులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో



జిల్లాకార్యదర్శి పరమేశ్వర చారి, నాయకులు మద్దిలేటి,లక్ష్మణ్,వెంకటయ్యపాల్గొ న్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

అమరచింత : రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏఐకేఎస్ వనపర్తి జిల్లా కోశాధికారి బీ వెంకటేష్ గోపి డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ. ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం



ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంయుక్తకిషన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో కొనసాగుతున్న ట్రాక్టర్ ర్యాలీలను జయప్రదం చేయాలని కోరారు. రైతు చట్టాలకు చట్టబద్ధత కల్పించాలన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శివ, రమేష్, అశోక్, వేణు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి



వీపనగండ్ల : పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని బీఆర్ఎస్, మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ అన్నారు. మండలంలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన సురేష్ రూ.40000 వడ్డే కురుమయ్య, రూ.24000, చాకలి సత్యం రూ.18 వేలు , గొల్ల రంగయ్య రూ.6500, లంబడి చంద్రయ్య 24000 కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను పెట్టి అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వేణుమాధవరెడ్డి , నాయకులు మౌలాలీ, గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక నిర్ణయాలతో ఉద్యోగులకు నష్టం



వనపర్తి /వనపర్తిరూరల్ : బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మికుల వ్యతిరేక నిర్ణయాలతో పోస్టల్ ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి డివిజన్ సెక్రటరీ శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపుమేరకు వనపర్తి డివిజన్ పోస్ట్ ఆఫీస్ వద్ద మధ్యాహ్నం ఒంటిగంటకు పోస్టల్ ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కేంద్రం వెంటనే డివిజన్ ఫండ్స్ కేటాయించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రరిటరీ అనిల్ కుమార్, రేణుక, వర్కింగ్‌కమిటీ సభ్యులు యుగేందర్ రామారావు, గణేశన్ మహరాజ్, దామోదర్, విజయ పాల్గొన్నారు.

ఉపకార వేతనాల కోసం విద్యార్థుల ఆందోళన

ఆత్మకూరు : పట్టణంలోని గాంధీ చౌక్‌లో అఖిలభారత విద్యార్థి పరిషత్ సంఘ ఆధ్వర్యంలో విద్యార్థులు పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవియాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 2200 కోట్ల ఉపకార వేతనాలను విడుదల చేయాలన్నారు. ఇటి కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులకు విష్ణు ,వంశీ, బాలకృష్ణ, శ్రీను మహేష్, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో

ఆత్మకూరు పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ,ప్రైవేటు జూనియర్ కళాశాలలు తెరిచి 9నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార



వేతనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అనిల్ ,శివ, ప్రదీప్ ,విష్ణు, మల్లేష్, సోహెల్, చరణ్ ,వినయ్, రాకేష్, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..

నవతెలంగాణ- ఊరుకొండ



మండల పరిధిలోని శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సాల్లో భాగంగా బుధవారం ఉత్సవ మూర్తులకు పంచామృ తాభిషేకం, అష్టోత్తర పూజలు నిర్వహించారు. స్వామి వారికి రాత్రి ఒంటె వాహన సేవ భజనలు కీర్తనలు చేస్తూ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస రెడ్డి, దేవాలయ పాలక మండలి సభ్యులు, అర్చకులు, శివ స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆయట్టుకు నీటిని విడుదల చేయాలి: సీపీఎం



నవతెలంగణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయంలో జూరాల చివరి ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలని ఆర్ఐ హన్మంతుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు డి ఈశ్వర్ మాట్లాడుతూ.. జూరాల చివరి ఆయకట్టుకు డి36 కాల్వకు నీళ్లలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలోని జటప్రోల్, గోపులాపురం, సింగవరం, కొండూర్ గ్రామాల రైతాంగానికి నీరురాక పంటలు ఎండిపోయే స్థితిలో ఉందని, రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. తక్షణమే సాగునీటిని జూరాల అధికారులు విడుదల చేయాలని రైతాంగాన్ని ఆదుకోవాలని లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కురుమయ్య, సభ్యుడు హనుమంతు, ఏల్లగౌడ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

- ఎంపీపీ భీమమ్మ



నవ తెలంగాణ - వంగూరు

కంటి చూపుతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ భీమమ్మ అన్నారు. బుధవారం మండలంలోని పోల్కంపల్లి పంచాయతీ ఆవరణంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ పట్టించుకోని వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నయ్య, జిల్లా కో -ఆప్షన్ సభ్యుడు హమీద్, శివకుమార్, సెక్రెటరీ కిషన్, లాలు యాదవ్, అంకు సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయన్న, వీరయ్య, ఎర్రవోళ్ల వెంకటయ్య, ఆటోశీను, డొక్కు వెంకటయ్య, వార్డ్ మెంబర్ అంకు రాములు, శేఖర్, మీసాల జంగయ్య అశోక్‌కుమార్, సీహెచ్‌వో సుధాకర్, సూపర్వైజర్లు ప్రమోద్, పద్మ, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుకు అపూర్వ స్పందన

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. బుధవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరానికి మండల ప్రజలు భారీగా తరలివచ్చి కంటి వైద్య పరీక్షల్లో నిర్వహించుకున్నారు. ఈ శిబిరాన్ని ఎంపీడీవో కరుణశ్రీ సందర్శించారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేయాలన్నారు. ఈ శిబిరంలో 590 మంది కంటి పరీక్షలు నిర్వహించి 77 మందికి కంటి అద్దాలు అందించారు. అలాగే 11 మంది సర్జరీ అవసరం ఉందని గుర్తించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు స్వప్న, సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, వైద్యసిబ్బంది సునంద గౌస్, అరుణరెడ్డి, ప్రియాంక తదితరులు ఉన్నారు.

రైతు పాల కేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ - అచంపేట్ రూరల్

పట్టణంలోని సాయినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన రైతు పాల కేంద్రాన్ని బుధవారం రెండో వార్డ్ కౌన్సిలర్ సుంకరి నిర్మాణ బాలరాజ్ ముఖ్య అతిథిగా హాజరై తెరాస శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాయి నగర్ కాలనీలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాలతో పాటు పాల పదార్థాలు గల కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో యాజమాన్యులు సయ్యద్ ముదస్సిర్, సయ్యద్ ముదబీర్, సయ్యద్‌షఫీ, నాయకులు సుంకరి మహేష్, లింగం, అమర్, ఎక్బాల్, ఎండీ నిరంజన్, మెకానిక్ ముజీబ్, జీలాని తదితరులు పాల్గొన్నారు.

27న ప్రధాని పరీక్షా పే చర్చ విద్యార్థులందరూ పాల్గొనాలి

నవతెలంగాణ -కందనూలు

ప్రధాని నరేంద్ర మోదీ జనవరి 27న ఉదయం 11 గంటలకు వార్షిక 'పరీక్ష పే చర్చ' సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సంభాషించనున్నట్లు డీఈవో గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటరాక్షన్ యొక్క ఆరో ఎడిషన్ న్యూఢిల్లీ తల్కతోరా ఇండోర్ స్టేడియం నుంచి దూరదర్శన్ ఇతరత్రాఛానల్‌ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని, విద్యార్థులందరూ వీక్షించేలా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం సాయంత్రం పట్టణంలోని చెక్ పోస్ట్ సమీపంలో చోటుచేసుకుంది. పట్టణ రెండో ఎస్సై ఎం రవి తెలిపిన వివరాల మేరకు.. దేవరకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మద్దిమడుగు నుండి అచ్చంపేటకు వస్తున్నదని, అదే సమయంలో అచ్చంపేట నుంచి అయ్యవారిపల్లికి చెందిన చింతల సైదులు తండ్రి లేట్ బసవలింగం ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతిచెందారని తెలిపారు. మృతదేహాన్ని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్ట్ నిమిత్తం పంపించామని, యాక్సిడెంట్ అయిన బస్సును ఆధీనంలోకి తీసుకున్నామని తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని జనంపల్లిశివారులో ఓ రైతు పొలంలో పనిచేస్తున్న గంగమ్మ ప్రమాదవశాత్తు నూర్పిడి యంత్రానికి తగిలి మృతి చెందడం చాలా బాధాకరమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ అన్నారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వ పరంగా రూ. ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి


నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

పాడి రైతులు విజయ డైరీ లో పాలు అమ్ముకొని విజయ పాలడైరీ నుంచి కలిగే ప్రయోజనాలను సద్వినియోగ చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు యాదవ్ ప్రకటనలో తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో త్వరలో విజయ పాల డైరీ ని ఏర్పాటు చేస్తామని, విజయ్ పాల డైరీలో పాలు పోయడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు ఆయన అవగాహన కల్పించారు. త్వరలోనే అన్ని గ్రామాలలో విజయపాల డైరీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిపై ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. విజయపాల డైరీలో రైతులు పాలు అమ్ముకుంటే సబ్సిడీ లభిస్తుందని, అలాగే ఇన్సూరెన్స్ కూడా వర్తిస్తుందని, ఇంకా ఎన్నో లాభాలు ఉన్నాయని వాటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన డీలర్ ఆది బులిష్ రాములు కుమారుడు నాలుగు రోజుల క్రితం రైలు ప్రమాదంలో మృతిచెందారు. బుధవారం విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావు వారి బాధితకుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్టరాముడు, చామంతిరాజు, మండల వైస్ ప్రెసిడెంట్ వీరపాగచెన్నకేశవులు, చంద్రమౌళి పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



తెలకపల్లిలో..

నవతెలంగాణ -కందనూలు

18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఉయ్యాల వాడలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు ఓటు యొక్క ప్రాధాన్యతను వారి బాధ్యతను వివరించి చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. అనం తరం విద్యార్థులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయిం చారు. మొదటిసారి ఓటు హక్కు పొందిన విద్యార్థులకు కలెక్టర్ చేతులమీదుగా ఎపిక్ కార్డులను అందజేశారు. అదేవిధంగా ఓటు హక్కు ఒక వజ్రాయుధమని బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ సైన్స్ కళాశాలలో ఓట రు డే సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు ఓటరు అవగాహన ర్యాలీని నిర్వ హించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. అనంతరం కళాశాలలో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో గోవింద రాజులు, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డీపీఆర్‌వో సీతారాం, నోడల్ ఆఫీసర్‌వెంకటరమణ, ఏవో శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్, అధికారులు తరంగిణి, రమేశ్, నరేందర్‌రెడ్డి, మాధవి, శ్రీలత కళాశాల అధ్యాపకులు శ్రీనివాసులు, రామకృష్ణ, ఆంజనేయులు, రాజు, ఉమాదేవి, వని త, శైలజ, దశరథం, ముజఫర్, నరేష్, రాఘవేందర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

తెలకపల్లి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బీఎల్‌వో డి చంద్రకళ అన్నారు. బుధవారం 13వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలు 183,184,185 లలో రంగవల్లులు వేసి ఓటు హక్కును నమోదు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతన ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఓటు వజ్రాయుధమని మంచి నాయకులను, ప్రభుత్వాలను ఎన్నుకొని సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడు తూ.. ఓటు అనేది మన హక్కు అని అంతేకాక ఓటు ఆయుధంగా పనిచేస్తుందని గ్రామ, రాష్ట్ర, దేశ భవిష్యత్తును మార్చేది ఒక ఓటు మాత్రమేనని ఆయన అన్నారు. ప్రతి ఓటరు అవినీతి లేని పాలనకు ఓటు వేసి గ్రామ రాష్ట్ర దేశ భవిష్యత్‌ను అగ్రభాగంలో నిలిపేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ ఓటును నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విష్ణువర్ధన్‌రావు, ఆర్ఐ శివన్నగౌడ్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గంట్రావుపల్లిలో సర్పంచ్ పగడాల చిన్నయ్య ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినో త్సవ సందర్భంగా పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లతో, అంగన్వాడీ టీచర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లోకినేని లక్ష్మణరావు, గ్రామ సెక్రటరీరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బిజినేపల్లి: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు వినియోగం- మన కర్తవ్యమనే అంశంపై ప్రిన్సిపల్ డాక్టర్ మల్లి కార్జున్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికా ర్జున్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని ఎలక్షన్లలో ఓటును వినియోగించుకోవడం ద్వారా మన ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణయ్య, నాగరాజు, నాగలింగం, సుష్మ, శివ, యాదగిరి, రమేష్, రవికుమార్, హమీద్ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని ఆర్డీఓ పాండు నాయక్ అన్నారు. బుధవారం అచ్చంపేటలో 18వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని డివిజన్‌లోని అన్ని శాఖల అధికారులు, విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్డీఓ కార్యాలయం నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పాండు నాయక్, తాసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, ఎంపీపీ శాంతాబాయిలోక్యానాయక్, మండల విద్యాధికారి రామారావు, సీఐ అనుదీప్, ఎస్సై గోవర్ధన్, ఆబ్కారీ సీఐకృష్ణ, ఆబ్కారీ ఎస్సై బాల్ రాజు, నాయబ్ తాసిల్దార్లు ఎస్. రాములు నాయక్, జే. అశోక్‌కుమార్, గిర్దావర్ కృష్ణాజీ, పోలమల్లయ్య, ఎస్ నాగేశ్వర్‌రావు, శ్రీశైలం పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని బస్టాండ్ వద్ద జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ హన్మంతు మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జున్‌గౌడ్, పీఈటీ శ్రీధర్, జూనియర్‌అసిస్టెంట్ ఉమదేవి పాల్గొన్నారు.

వంగూరు : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆధ్వర్యంలో ఓటుహక్కు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజునాయక్ మాట్లాడుతూ.. ఓటు హక్కుని నమ్ముకోవాలి కానీ అమ్ముకోవద్దని ఓటు యొక్క ప్రాముఖ్యత పై ప్రసంగించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పవన్‌కుమార్, ఎస్సై సుగూరికురుమూర్తి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు హమీద్, డీటీ బీశ్వనాయక్, ఆర్ఐ సుధారాణి, ఎంపీవో లక్ష్మణ్, మదన్‌కుమార్‌రెడ్డి కృష్ణయ్య, నారాయణ, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..

తొమ్మిదేండ్లు..150 ఇండ్ల నిర్మాణం

- ఐదువేల డబుల్ బెడ్రూంలు ఎక్కడ
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ

నవతెలంగాణ- అచ్చంపేట



ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వం పేదలకు ఐదువేల డబుల్ బెడ్రూంలు నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి గొప్పలు చెప్పారని, తొమ్మిదేండ్ల కాలంలో కేవలం 150ఇండ్లు నిర్మించారని ఈ సమయంలో శ్రీశైలం ప్రాజెక్టులు రెండునిర్మాణం చెయొచ్చని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డబుల్‌బెడ్రూంలు నిర్మించిన స్థలంలో 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం 1600 ఇండ్ల స్థలాలు పేదలకు ఇచ్చిందని, పూర్తయిన ఇండ్లను మొదటవారికే ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన రాజీవ్ స్వగృహ కల్పన ఇండ్లను తామే కట్టామని ప్రభుత్వం చెప్పుకుంటుందన్నారు.. పట్టణంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన రాజీవ్‌నగర్ కాలనీనీ స్థానిక ఎమ్మెల్యేగువ్వల బాలరాజు పట్టించుకోవడంలేదని, వివక్షత చూపుతున్నారని ఆరోపించారు. పదిరోజులలో పేదలకు పంపిణీ చేయకపోతే కాంగ్రెస్ అధ్వర్యంలో పేదలు అక్రమించుకొని స్వాధీనం చేసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు గోపాల్‌రెడ్డి, రామనాథం, కాశన్నయాదవ్, అంతటి మల్లేష్, కౌన్సిలర్ గౌరీశంకర్, మహబూబ్‌అలీ, వెంకట్‌రెడ్డి, రఘు, అజయ్‌యాదవ్, ఖాదర్‌బాషా, వెంకట్ రమణ తదితరులు ఉన్నారు.

ఓటు వజ్రాయుధం

- ఎంపీపీ కొమ్ము మధు

నవతెలంగాణ -తెలకపల్లి

ఓటు వజ్రాయుధం లాంటిదని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. బుధవారం సాయంత్రం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సి ఎల్ ఆర్ విద్యాసంస్థలో ఓటు హక్కు పై వయోజన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వయోజనులు తమ ఓటు హక్కును నమోదు చేసుకుని మంచి నాయకులను మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వయోజన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి మండల పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధుతో పాటు ఎంపీటీసీ ఆర్ రమేష్ తాసిల్దార్ తబితా రాణి విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ఎస్ సందీప్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి..

నవ తెలంగాణ- వెల్దండ

యసంగి లో వంటలు వేస్తున్న రైతులు తప్పనిగా వారు సాగు చేసిన పంటల వివరాలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలనీ వెల్దండ , పెద్దపూర్ ఏఈవో సురేష్ , గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు పరిధిలోని పెద్దపూర్‌లో పంటల నమోదు కార్యక్రమం చేపట్టారు.

141 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల సర్వీస్ వెరిఫికేషన్ పూర్తి

- డీఈవో గోవిందరాజులు

నవ తెలంగాణ- కందనూలు

జిల్లాలో పనిచేస్తున్న 141 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల సర్వీస్ రికార్డుల వెరిఫికేషన్ పూర్తి, బుధవారం డీఈవో కార్యాలయంలో 5మంది ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో సర్వీస్ బుక్కుల వెరిఫికేషన్ పూర్తి చేసినట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు. జిల్లాలో 2002 డిసెంబర్ వరకు జాయిన్ అయినా జర్నల్ మరియు ఎస్సీ, 2007 వరకు జాయిన్ అయినా గిరిజన, 2019 వరకు జాయిన్ అయినా దివ్యాంగ, కమ్యూనిటీలకు సంబంధించిన స్కూల్ అసిస్టెంట్ల ఉపాధ్యాయుల సర్వీస్ పర్టిక్యులర్ ఉద్యోగంలో జాయిన్ అయిన తేదీ, కుల ధ్రువీకరణ, డిపార్మెంట్ పరీక్షల ఉత్తీర్ణత పత్రాలు, విద్యా అర్హతల సర్టిఫికెట్లు, ప్రమోషన్ తేదీలు, దివ్యాంగ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ పూర్తయిందన్నారు. జిల్లాలో పనిచేస్తున్న 141 మంది స్కూల్ అసిస్టెంట్ల జాబితాను మల్టీ జోన్‌లో ఒకటి నిష్పత్తి మూడు ప్రకారం ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్‌లు ఇచ్చేందుకు ఆర్‌జేడీ హైదరాబాదుకు జాబితాను పంపనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏసీ రాజశేఖర్‌రావు, నోడల్ అధికారి కురుమయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వరలక్ష్మి, రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రవియాదవ్, శ్రీనివాసచారి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ప్రసాద్‌గౌడ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ల శెట్టి, వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



ముమ్మరంగా సభ్యత్వాల నమోదు

నవతెలంగాణ- కొల్లాపూర్

ముక్కిడి గుండం గ్రామంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు ఇల్లులు తిరుగుతూ సభ్యత్వ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి సభావత్ అశోక్ మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంఘం సభ్యత్వం ప్రతి ఒక్క గిరిజనుడు తీసుకోవాలని రాష్ట్రంలో గిరిజన హక్కులపై అనేక ఉద్యమాలు చేసి రాష్ట్ర ప్రభుత్వంపై రాజీలేని పోరాటాలు చేస్తుందని రాజ్యాంగం లో మనకు కల్పించినటువంటి హక్కులు గాని పోడు భూముల విషయాల్లో గాని 10శాతం రిజర్వేషన్ పై అనేక ఉద్యమాలు చేసి తండాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిధులు కేటాయించాలని తండాలలో గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించాలని గిరిజన బంధు ఇవ్వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ గిరిజన నాయకులు సభ్యత్వ కార్యక్రమంలో కొర్ర రాములు నాయక్ పి బాలు నాయక్ కూడా సౌమ్య నాయక్ శంకర్ నాయక్ శ్రీరాములు నాయక్ శివ నాయక్ గిరిజన మహిళలు లక్ష్మీ భోజి లలిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలోని నంచర్లలో ఇటీవల అనారోగ్యంతో కడుమూరు వీరారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి తన వంతు సహాయంగా తన అనుచరుల చేత 5000 రూపాయలు బిఎమ్ఆర్ ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వ సభ సమావేశం

నవతెలంగాణ- తాదూర్

మండలంలో ఎంపీడీవో సమావేశ మందిరంలో శ్రీదేవి ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన సభ సమావేశం బుధవారం నిర్వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. అల్లాపూర్ ఎంపీటీసీ కరుణాకర్ మాట్లాడుతూ.. ఏర్పాటు 15 సంవత్సరాల క్రితం చేసినటువంటి చెక్‌డ్యాం పూర్తిగా తొలగించి చదును చేసుకోవడం జరిగిందన్నారు. నీటిపారుదల శాఖ అధికారి నరసింహులు మాట్లాడుతూ.. మా దృష్టికి రాలేదని పై అధికారులకు సమాచారం అందించి వాటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉపాధి హామీలో పండ్లతోటలు సాగుచేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని రైతులను కోరారు. పొలమూరు సర్పంచ్ నాగయ్య మాట్లాడుతూ.. గ్రామంలో ఆశావర్కర్లు లేరని ఎప్పుడు నియమిస్తారని ప్రశ్నించారు. డాక్టర్ సంతోష్ అభిరామ్ సమాధానం ఇస్తూ ఆశావర్కర్లకు సంబంధించింది నోటిఫికేసన్ వచ్చిన వెంటనే ఆశా వర్కర్ ఖాళీలను భర్తీచేస్తామన్నారు. డీపీఎల్‌వో రామ్మోహన్ మాట్లాడుతూ.. 14 ఫైనాన్స్ నిధులనుంచి పాలలో సీసీరోడ్లు, శానిటేషన్‌కిట్లు మొదలైనవి రావడం జరిగిందని వాటికి ప్రణాళికలను తయారుచేసి పంపాలని గ్రామ సభల ద్వారా తీర్మానంచేసి పనులను గుర్తించాలన్నారు. పంచాయతీ నేషనల్ అవార్డ్స్‌కు జిల్లా వారీగా 25గ్రామాలను ఎంపికచేసి పంపగా తాడూరు మండలానికి సంబంధించి అల్లాపూర్, ఇంద్రకల్ గ్రామాలు ఈ అవార్డు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం ఓటర్స్‌డే సందర్భంగా తాసిల్దార్ కార్తీక్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటును సద్విని యోగపర్చుకోవాలన్నారు. ఆయాశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలోని విశ్వ భారతి జూనియర్ కళాశాల లో బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి తహసీల్దార్ జ్యోతి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, సర్పంచ్ చంద్రకళ, ఎంపిటిసి బాలయ్య,ఇంటర్,డిగ్రీ కళాశాలాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి,తిరుపతిరెడ్డిఅధ్యాపకబృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ ఐకెపీవీవోఏల జిల్లా విస్తృతస్థాయి సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఐకేపీవీవోఏలతో రాష్ట్ర ప్రభుత్వం చాలీచాలని రూ. 3900వేలు వేతనం ఇస్తూ వెట్టిచాకిరి చేయి స్తుందన్నారు. రోజురోజుకీ ఆన్లైన్ పనులపేరుతో పనిభారం పెంచుతూ వీవోఏ లను ఇబ్బందులకు గురిచే స్తుందన్నారు. వీవోఏలను సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఫిబ్రవరి 9,10 రెండు రోజులు హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సుమలత, జిల్లా ఉపాధ్యక్షురాలు సుమతి, జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయలు, జిల్లా కో-శాధికారి మల్లేష్, సంఘం గౌరవ అధ్యక్షుడు పర్వతాలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సరుకులు అందజేత

నవ తెలంగాణ -వెల్దండ

మండలం పరిధిలోని కొట్ర గ్రామానికి దు రాములమ్మ చెందిన ఇటీవల మృతి చెందారు.మృతురాలి కుటుంబ సభ్యులను కొట్ర గ్రామ సేవా సమితి సభ్యులు బుధవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతురాలి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు రవీందర్ యాదవ్ , వెంకటయ్య , వీరేందర్ యాదవ్ ,మల్లేష్ , అర్జున్ , నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సాంకేతిక విధానంపై శిక్షణ

నవతెలంగాణ- కందనూలు

జిల్లా సింగిల్ విండో కార్యాలయంలో ఎరువుల వ్యాపారం చేసే డివిజన్ స్థాయి డీలర్లందరికీ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లైసెన్సెస్‌కి సంబంధించిన సాంకేతిక విధానాల గురించి వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు కమిషనర్ ఆదేశాల మేరకు సూచనలు ఇచ్చారు. ఇప్పటివరకు ఉన్న విధానం ద్వారా కాకుండా వ్యాపారం చేయదలచిన వారు వారికి సంబంధించినటువంటి యూజర్ ఐడీ ద్వారా మాత్రమే లైసెన్స్‌కి కావాల్సిన పూర్తి వివరాలను నమోదు చేసి సంబంధిత అధికారులకు ధ్రువీకరణకోసం పంపిస్తామన్నారు. ఈ విధానం ఈ నెల 26 నుంచి అమలవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పి. నర్మదా ,రమేష్ కుమార్, కమల్ కుమార్, సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



డీఈఓకు సన్మానం

నారాయణపేట టౌన్: పేట డీఈవోగా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ షేక్ లియాకత్ అలీని పీఆర్టీయూటీఎస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్‌రెడ్డి, అధ్యక్షుడు పి.నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జరిగే పదోన్నతులు, బదిలీల ప్రక్రియను ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా జరగడానికి మా సంఘం మీకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నర్సింహులు, ఏఎంవో విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, సిబ్బంది ఐఆర్పీలు మాసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జికి న్యాయవాదుల వినతి

అలంపూర్ : అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు పరిధిలో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టుని మంజూరు చేయాలని బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవితకు వినతిపత్రం అందజేశారు. న్యాయవాదులు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న జూనియర్ సివిల్ కోర్టులో కేసులు అధికంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న కోర్టుతో పాటు అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేస్తే కేసులు సత్వరమే పరిష్కారమయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారి లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, న్యాయవాదులు నా గరాజు, తిమ్మారెడ్డి, లక్ష్మణ ప్రసాద్, రాజేశ్వరి, శ్రీనివాసులు, ఏ.మధు, ఆంజ నేయులు, కిషన్ రావు, వెంకటేష్, మధుసూదన్ ఉన్నారు.



అంకితభావంతో విధులు నిర్వర్తించాలి : ఎస్పీ

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

డిసెంబర్ నెలలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రోత్సా హకాలు రివార్డ్స్ బుధవారం ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫంక్షనల్ వర్టికల్స్ గురించి ఎస్పీ మాట్లా డుతూ పేట జిల్లా పరిధిలో వర్టికల్ వారీగా డిసెంబర్ నెలలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అధికారులను గుర్తించి ప్రతినెల కేపిఐ రివార్డ్స్ అధికారులకు సిబ్బందినీ ప్రోత్సహించే విధంగా రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళల సేవలు అందించడానికి అందుబా టులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు కే సత్యనా రాయణ, వెంకటేశ్వరరావు, ఆర్ఐ రాఘవరావు, ఎస్సైలు పర్వతాలు, విక్రమ్, వసంత, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ

- ఎమ్మెల్యే, జెడ్పీ చైర్పర్సన్

నవతెలంగాణ- ధరూరు

మండలంలోని మార్లబీడులో నీటిట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేయడంతోపాటు పీహెచ్‌సీ, రైతువేదికలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ సరిత చేతులమీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యర్యకర్తలు బురెడ్డిపల్లి నుంచి ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ చేపట్టి ఎమ్మెల్యే, జెడ్పీ చైర్పర్సన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన మా దళపతికి మీ అండదండలు ఉండాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాలలో దేశంలో ఎన్నడలేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం సాగు, తాగునీరుతోపాటు వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పక్షపాతిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో మార్లబీడుసర్పంచ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూర్పిడి యంత్రానికి తగిలి మహిళ మృతి

నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని జనంపల్లి శివారులో ఓ రైతు పొలంలో వేరుశనగ నూర్పిడి పనులు నిర్వహిస్తున్నారు. తీగలపల్లి గ్రామానికి చెందిన గంగమ్మ అనే మహిళ వేరుశనగ నూర్పిడి పనికి కూలిగా వెళ్లింది. అయితే వేరుశనగ నూర్పిడి పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మెడకు ఉన్న టవాలు నూర్పిడి యంత్రం మిషన్‌కు చుట్టుకొవడంతో తల, మొండెం వేరై అక్కడికక్కడే మృతిచెందింది. దీంతో స్థానిక ఎస్సై నరేందర్‌రెడ్డి సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

నవతెలంగాణ - అయిజ

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న అన్నారు. అనంతరం కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ చైర్మన్ మాల నరసింహులు అన్నారు. మున్సిపాలిటీలో బుధవారం బస్తీదవాఖనలో ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్న దేవన్న మాట్లాడుతూ.. కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌టౌన్ ప్రెసిడెంట్ ఎండీ మైబు, ఏఈ గోపాల్, మున్సిపాలిటీ మేనేజర్ రాజేష్‌కుమార్, వార్డు కౌన్సిలర్ సరళ పావని వెంకటేష్, ఎండీరఫీ, వైద్యాధికారి సుధారాణి, పీహెచ్ఎన్ భారతి, రహిమాన్ అలీ, టైలర్ జాఫర్, ఇస్మాయిల్, మంగలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

380 మందికి కంటి పరీక్షలు

తాడూర్ : తాడురు , గుంత కోడూరు కంటివెలుగు శిబిరంలో 380 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు క్యాంపు అధికారి డాక్టర్ ఇస్మాయిల్ తెలిపారు 30 మందికి కంటి అద్దాలు అందజేసి 15 మందికి ఆపరేషన్‌ల నిమిత్తం గుర్తించినట్లు పేర్కొన్నారు. తాడూరు సర్పంచ్ అనుపటి యాదమ్మ శిబిరాన్ని సందర్శించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సంతోష్ ,అభిరామ్, శివ శంకర్, వైద్య సిబ్బంది రాజేశ్వరీ , జ్యోతీ, శ్రీనివాసులు, హైమావతి , సునీత , రాజేశ్వరీ పారిజాత, ప్రతిభా ఆశ కార్య కర్తలు జ్యోతీ సుమతీ , శశికళ పాల్గొన్నారు.

నర్సరీలపై శ్రద్ధ వహించాలి

- మండల అభివృద్ధి అధికారి రమణారావు

నవతెలంగాణ -ఉండవల్లి

పంచాయతీ పరిధిలో చేపడుతున్న నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మానపాడు ఎంపీడీవో రమణారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్న పోతులపాడు, అమరవాయి, ఆముదాలపాడు గ్రామాల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్సరీలోను జర్మనేషన్ సరిగ్గా లేకపోతే రీ జర్మినేషన్ సీడ్‌కోసం విత్తనాలు సిద్ధంగా ఉంచుకోవాలని వారు తెలిపారు. ఎక్కడ నిర్లక్ష్యం లేకుండా పనుల్లో జాగ్రత్త వహిస్తూ నర్సరీలను పర్యవేక్షణ చేయాలనితెలిపారు. కూలీలతో పనులు చేయించేందుకు పంచాయతీ కార్యదర్శులు నిత్యం పనులు దగ్గర ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శులు, కూలీలు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి

- వీఆర్ఏ జేఏసీ జిల్లా చైర్మన్ రాజప్ప

నవ తెలంగాణ -ఊట్కూర్

ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వీఆర్ఏజేఏసీ జిల్లా చైర్మన్ రాజప్ప అన్నారు. బుధవారం మండలంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో వీఆర్ఏ జేఏసీ జిల్లా చైర్మన్‌రాజప్ప మాట్లాడుతూ.. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని గతంలో 80రోజులు రాష్ట్రంలోని అన్ని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెను కొనసాగించడం జరిగిందన్న విషయాన్ని గుర్తుచేశారు. అప్పట్లో కేటీఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ వీఆర్ఏలతో చర్చలు జరిపి నవంబర్ 7 తర్వాత వీఆర్ఏలకు పేస్కేల్ ఇస్తామని హామీ ఇచ్చారని, విషయాన్ని గుర్తు చేశారు. నేటి వరకు హామీ అమలు కాకపోవడంతో వెంటనే హామీఅమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28వరకు స్పందించి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని రాష్ట్ర జేఏసీలో తీర్మానంచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ వెంకటప్ప, నాయకులు భీంరావు, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

రూ. 2 లక్షల చెక్కు అందజేత

నవ తెలంగాణ - బిజినేపల్లి

మండలంలో పాలెం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో దాసర్ల శివుడు భార్య భాగ్యమ్మ టీజేజేఎం స్కీం నుంచి రూ. 330ల పాలసీతో యూనియన్ బ్యాంక్ పాలెంలో పాలసీ చేసి అనారోగ్యంతో మృతి చెందారు. పాలసీ స్కీం నుంచి మంజూరైన రూ. 2 లక్షల చెక్కును పాలెం బ్యాంక్‌శాఖ బ్రాంచ్ మేనేజర్ అధికారులు కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సందీప్, కిరణ్, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు పొట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ- కందనూలు

బాలవికసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు పుట్టిన రోజు వేడుకలను నాగర్ కర్నూల్ పట్టణంలోనీ మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారి/ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.కె. సుధాకర్ లాల్ పాల్గొని మాట్లాడుతూ.. పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటున్న 27 మంది అనాథ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసి, వారికీ కేక్ తినిపించి, ఆశీర్వదించారు. మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్ గౌడ్ , జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరి సి.రమేష్ రెడ్డి, బాలవికాస సంస్థ సభ్యులు శోభ, కల్యాణి, రామేశ్వరి, మరియు బాలవికాస మహిళ సభ్యులు ఐదు వందల మంది పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగంచేసుకోవాలి

- ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ యొక్క ర్యాలీని కలెక్టర్ కోయ శ్రీహర్ష జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రతి ఓటరుకు కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం బాధ్యతగా భావించాలన్నారు. ఓటు యొక్క ప్రాధాన్యతను దాని బాధ్యతను వివరించి చెప్పారు. ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన ప్రామాణికం చేసుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతకు ఓటరు జాబితాలో పేరు నమోదుకు అవకాశం ఇచ్చేవారని ఎన్నికల సమయంలో చాలామంది యువత ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోలేక పోవడానికి గుర్తించి గత మూడు సంవత్సరాల నుండి ప్రతి మూడు నెలలకు ఒకటో తేదీని ప్రామాణికం చేసుకొని 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని అన్నారు. యువత అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది అన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. మొదటిసారిగా ఓటు హక్కు పొందిన వారికి ఆర్డిఓ చేతులమీదుగా ఎపిక్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి కృష్ణమాచారి, తాసిల్దార్ దానయ్య, జెడ్పి సీఈవో జ్యోతి, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంలోని జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల నుంచి బస్టాండ్ గ్రామపంచాయతీ దగ్గరకు విద్యార్థులతో ర్యాలీ ప్రారంభించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం లో పాల్గొన్న సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి, తాసిల్దార్ రవికుమార్, ఎస్సై పవన్‌కుమార్, జాతీయ ఓటర్ల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, కాలేజీ ప్రిన్సిపాల్ శశిధర్‌రెడ్డి, ఎంఈఓ కొండారెడ్డి, పంచాయతీ కార్యదర్శి జగన్నాథం, గాజుల సంతోష్, ఎస్ రాము, ఉపాధ్యాయులు పరశురాం, రాజు, సాగర్, ఆర్ఐ కరీం, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు

ధరూరు: జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్‌కేశవ్ జాతీయ ఓటర్ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఓటుహక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్యం మనుగడకు సాగించాలంటే ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ నర్సింహ, కౌన్సిలర్లు నరహరి, శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, బీఆర్ఎస్ నాయకులు బొట్టు సుధాకర్, పార్టీ యువ నాయకులు భగీరథవంశీ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట టౌన్

ఊట్కూర్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని పంచాయతీ భవనం వద్ద బుధవారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓటు విలువ వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోకాళ్లప్ప, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యశాఖఅధికారులు, సిబ్బంది పంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్వాడీటీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మండలంలో బుధవారం తాసిల్దార్ రామకోటి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామకోటి మాట్లాడుతూ.. ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ తాసిల్దార్ శ్రీనివాసులు, తాసిల్దార్ కా ర్యాల సిబ్బంది ఎంపీడీవో యశోదమ్మ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉండవల్లి: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని అర్హత ఉన్న ఓటర్లందరూ నిష్పక్షపాతకంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రజలతో అధికారులు ప్రతిజ్ఞ చేశారు. బుధవారం మనపాడు మండలంలోని గాంధీ విగ్రహం వద్ద విద్యార్థినులు, విద్యార్థులు అధికారులు ర్యాలీగా వచ్చి ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలో అధికారులు ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దారి వీరభద్రప్ప, మండల పరిషత్ అధికా రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, డిప్యూటీ తాసిల్దార్ కరుణాకర్ రావు, పంచాయతీరాజ్ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మరికల్‌లో..



గట్టులో..

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ధరూర్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గారితో కలిసి వైయస్సార్ చౌక్ లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వాలను మార్చే శక్తి ఓటుకు ఉన్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ తో ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా పూర్తి వివరాలతో ఓటును నమోదు చేసుకోవచ్చన్నారు. వై ఎస్ ఆర్ చౌక్ పాత బస్టాండ్ నుంచి మొదలు పెట్టి కృష్ణవేణి చౌక్ నుంచి రాజీవ్ మార్గం గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అదనప కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్ డీ ఓ రాములు, ఇంటర్ మీడియాట్ కోఆర్డినేటర్ హృదయ రాజు, జెడ్పీ సీఈఓ విజయనయాక్, డిప్యూటీ సీఈఓ ముసాయిదా బేగం, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రమేష్ బాబు, శ్వేత ప్రియదర్శిని, డీపీఆర్ఓ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు , సంబందిత అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలి

అచ్చంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ నియమకాలలో పెట్టిన అవకతవలను వెంటనే తొలగించి అర్హులందరికీ ఉద్యోగం కల్పించాలని అచ్చంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల అజయ్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బద్దుల అజయ్ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి , జిల్లా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రన్నింగ్ లో క్వాలిఫై అయిన వారందరిని మెయిన్స్ పరీక్ష కి అనుమతించాలన్నారు. హై కోర్టు తీర్పు ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులందరికీ ఏడు మార్కులు కలపగా అర్హత సాధించిన వారందరిని మెయిన్స్ పరీక్ష కి అనుమతించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేణయ్య, మాజీ ఎంపీపీ రామనాథం, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కుంద మల్లికార్జున్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంజి యాదవ్ , కృష్ణ నాయక్, యూత్ కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రెటరీ రాజు, ఉప్పునుంతల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, పదర మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశన్నయాదవ్ ఐ ఎన్ టి సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజగోపాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్, మహేష్, జనార్దన్, కురుమయ్య, మహేష్, శ్రీహరి, ఎన్ ఎస్ యు ఐ అమ్రాబాద్ మండల అధ్యక్షుడు లింగేశ్వర యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అభిషేక్, పాండు, పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

కందనూలు : పుట్టిన ఊరిని మరచి పోకుండా, తను చదువు కున్న పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు గత 17 సంవత్సరాలుగా నగదు రూపంలో ఏటా స్కాలర్‌షిప్ ఇస్తున్న నాగర్ కర్నూలు జిల్లా శ్రీపురం గ్రామానికి చెందిన, కళా సంస్థ ఆకృతి అధ్యక్షులు ఆకృతి సుధాకర్‌ను జిల్లా కలెక్టర్ పీ ఉదయ్‌కుమార్, జిల్లా ఎస్పీ మనోహర్‌లు అభినందించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీపురం గ్రామ జెడ్పీహెచ్ఎస్ లో10 తరగతిలో 9.7 గ్రేడ్ మార్కులతో మొదటి రాంక్ వచ్చిన రాశోజు మౌనికకు రూ. 5000 ల నగదు , రెండో రాంక్ సాధించిన మారుక కల్పనకు రూ.3000 ల నగదు అందజేశారు. శాలువా, ప్రశంసా పత్రం నిర్వాహకుల తరపున జిల్లా కలెక్టర్ అందజేసి ప్రశంసించారు.. మరింత కష్ట పడి చదివి గ్రామానికి, జిల్లా కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఆకృతి సుధాకర్‌తో పాటు ఆయన సోదరులు పీ రామ్మోహన్ రావు, పీ రాంకిషన్ రావు,పీ రఘునందన్ రావు, పాల్గొన్నారు.

కంపెనీకి పూర్తిస్థాయిలో అనుమతులు

నవతెలంగాణ- మరికల్

మండలంలోని చిత్తనూర్‌లో నిర్మిస్తున్న జూరాల పరిశ్రమకు కంపెనీ పూర్తిస్థాయిలో అనుమతులు ఉన్నాయని జూరాల ఆర్గానిక్ ఫార్మ్స్ కంపెనీ నిర్వాహకులు లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో జూరాల కంపెనీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలిపారు. అవసరమైన నీటిని జూరాల పరిశ్రమకు ఆయకట్టు బ్యాక్‌వాటర్‌ను కేటాయించినట్లు పేర్కొన్నారు. కంపెనీ కొనుగోలు చేసిన ప్రతి ఎకరం పట్టా భూమి మాత్రమేనని ఆయన వివరించారు . జూరాల ఆగ్రోనిక్ ఫార్మర్స్ కంపెనీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు , ప్రభుత్వ సంస్థల నుంచి పరిశ్రమ స్థాపించడానికి కావాల్సిన అన్ని అనుమతులు అధికారికంగా లభించాయని వివరించారు. ఈ కంపెనీ ద్వారా మూడు ఉత్పత్తులు తయారు చేయడం జరుగుతుందన్నారు .ఈ పరిశ్రమని జీరో లిక్విడ్ డిశ్చార్జ్ ప్లాంట్ అని కూడా పిలవడం జరుగుతుందన్నారు. ఈ పరిశ్రమ వలన ఎటువంటి కాలుష్యం రాదన్నారు. ఎటువంటి వ్యర్థాలు ఉత్పత్తి కానీ ఆయన తెలిసి చెప్పారు. విత్తనాల్ని పెట్రోల్లో కలపడం వల్ల వాయు కాలుష్యం తగ్గుతుందన్నారు. మా ఫ్యాక్టరీ చుట్టుపక్కల గ్రామాలకి మా ఫ్యాక్టరీ పైన ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని వివరించారు. కంపెనీ చుట్టుపక్కల రైతులు పండించిన ధాన్యాన్ని కంపెనీ వారే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కంపెనీ ద్వారా దాదాపు 2000 పైగా ఉద్యోగ అవకాశాలు స్థానికులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంపెనీలో ఎలాంటి అసైన్మెంట్ భూములు లేవని వివరించారు. కంపెనీ కంచ నుండి జిన్నారం ,చిత్తనూరుకు, వెళ్లే నాక్షబాట రోడ్డు సౌకర్యం కూడా కల్పించేందుకు కంపెనీ ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. కంపెనీ చుట్టుపక్కల 10 కిలోమీటర్లు ఉన్న గ్రామాలకు కంపెనీ దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. కంపెనీ చుట్టుపక్కల గ్రామాలు ఉన్న ఎవరికి ఎలాంటి సందేహాలున్న నేరుగా కంపెనీకి దగ్గరికి వచ్చి తమ సందేహాలను నివృతం చేసుకోవచ్చని అన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



ఇటిక్యాల: ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేస్తే నాలుగు సంవత్సరాల నుండి 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయాన్ని పొందొచ్చని మండల ఉద్యాన శాఖ అధికారి రాజశేఖర్ ఉన్నారు. బుధవారం మండలంలోని చాగా పురంలో రైతువేదిక కార్యాలయంలో పామాయిల్ మొక్కల సాగుపై రైతులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్యాన శాఖ అధికారి రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటల సాగుకు తక్కువ పెట్టుబడితో పాటు దీర్ఘకాలిక మన్నిక గుణం కలిగి ఉంటుందని తెలిపారు. ఆయిల్ ఫా మ్ మొక్క సాగులో చీడపీడల బాధ తక్కువగా ఉంటుందన్నారు.. అదేవిధంగా రైతుకు నెలనెలా స్థిరమైన ఆదాయాన్ని ఇస్తూ భవిష్యత్తు అవసరాల దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పామాయిల్ మొక్కల పెంపకానికి భారీగా సబ్సిడీ ప్రోత్సాహం అందిస్తుందన్నారు. మొక్క ధర రూ.193లు గాను 173లు ప్రభుత్వమే సబ్సిడీ ఇచ్చి కేవలం రూ. 20 రూపాయలకే ఒక మొక్కను రైతులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత సింహ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

నూతన కార్యాలయాన్ని ప్రారంభం

గట్టు : మండలంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నూతన కా ర్యాలయాన్ని జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్, మండల అధ్యక్షుడు ఎస్ బలరాం నాయుడుతో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మహనీయులు మహాత్మాజోతిరావు పూలే, సావిత్రిభాయిపూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. మండలపరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బాధ్యతగా పనిచేస్తూ ఒక వేదికగా మండల కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. ఈనడిగడ్డ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని అలాంటి వారి కోసం పేద వర్గాల పక్షాన నిలబడి నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం ప్రతినిత్యం పోరాటం చేస్తూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఒక వేదికగా ఉంటుందన్నారు. ఓటు దినోత్సవ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ రాజ్యాంగబద్ధంగా వచ్చినటువంటి ఓటును అమ్ముకొమని, నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి మా ఓటును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, రంగస్వామి, మండల ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, నాయకులు ప్రేమ్ రాజ్,కార్యదర్శి తిమ్మప్ప, ఉప్పరి కృష్ణ, తిమ్మప్ప, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, కార్యదర్శి రాము, నాయకులు పరుషరాముడు, జగదీష్, కేటీదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్నగౌడ్, ఎల్లేష్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



దళితబంధుకు నిధులు విడుదల చేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న

నవతెలంగాణ- కందనూలు

దళితబంధు కోసం 2022-23 సంవత్సరానికిగాను కేటాయించిన రూ.17,700 కోట్లు తక్షణమే విడుదల చేయాలని నియోజకవర్గానికి 1500 మందికి ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటికాశన్న డిమాండ్ చేశారు. బుధవారం ఉయ్యాలవాడ వార్డుపరిధిలో ఎస్సీలు బుడుగజంగాలు ఇంటింటికీ తిరిగి సర్వేచేశారు.ప్రభుత్వం మొదట ప్రకటించిన విధంగా 1500 కుటుంబాలకు దళితబంధు ఇవ్వాలని, రాజకీయ జోక్యం లేకుండా అధికారుల ద్వారా అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు బడ్జెట్లో కేటాయింపుచేసి దారి మళ్లించడం సరైంది కాదని అన్నారు. దళిత బంధుపై ప్రజలలో అపోహలు ఉన్నాయని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా చేసేందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. దళితబంధు సాధనకోసం ఈ నెల 27న కలెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదులు, బాలు, కురుమూర్తి, శివ, నరేష్, విజయ్, మల్లయ్య, వీరస్వామి, వెంకటయ్య, జమ్ములు, రాములు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్స్‌ను అమలు చేయాలి :బీఎస్పీ



నవతెలంగాణ - అయిజ

బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) ఆధ్వర్యంలో బీసీలకు 52శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని బుధవారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నిరసన చేశారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ నియోజక వర్గ ఇన్‌చార్జి సీసాల వెంకట్ రెడ్డి (బీసీ), గద్వాల టౌన్ ప్రెసిడెంట్ బోయ మండ్ల రవి, ఇతర బీసీ నాయకులు మాట్లాడుతూ.. బీసీలను 70ఏండ్లుగా పాలక ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. 7శాతం జనాభా ఉన్న వారికి, కేంద్ర ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్స్ కల్పించిందని, మరి బీసీలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. బీసీలను ఈ దేశ పౌరులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదని ఆరోపించారు. బీసీల జనాభా దామాషాకు అనుగుణంగా 52శాతం రిజర్వేషన్స్‌ను అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం మండల ఎంఆర్‌వో కార్యాలయం వద్దకు వెళ్లి తాసిల్దార్‌కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నాయుడు, కృష్ణ, వడ్డేపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, రాజోలి మండల అధ్యక్షులు సుందర్ రాజు, మద్దిలేటి, తిమ్మన్న, బుడ్డన్న, సీనియర్ నాయకులు స్వామిదాస్, జిల్లేడు దిన్నెమహేందర్, దస్తగిరి, వినోద్‌కుమార్, అనిల్ కుమార్, ముని, గోపాల్‌రెడ్డి, సవారన్న తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ- గట్టు

మండలంలోని చిన్నోనిపల్లి ఆర్‌అండ్ ఆర్ సెంటర్ నుండి మిట్టదొడ్డి వరకు కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులను బుధవారం ఎంపీపీ జె విజయ్ కుమార్ పరిశీలించారు. బీటీరోడ్డు పనులు ఇరిగేషన్ శాఖవారి పర్యేక్షణలో కొనసాగుతున్నాయి. అంతంపల్లి నుంచి గట్టు మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం ఏర్పడిందని ఎంపీపీ ఆనందం వ్యక్తం చేశారు. బీటీరోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. రోడ్డుతో చుట్టూ పక్కన గ్రామాలకు రవాణా సౌకర్యం ఏర్ప డిందన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టదొడ్డి సర్పంచ్ షడ్రిక్, ముచ్చోనిపల్లి సర్పంచ్ చిన్న గోవిందు, బీఆర్ఎస్ నాయకులు సుభాన్, గురన్న, నర్సింహులు సుదర్శన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

18 వేలు వేతనం చెల్లించాలి

నవతెలంగాణ -గట్టు

మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవీలో పోస్టర్ ఆవిష్కరణ ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్ పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీమ్‌పాషా పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లడుతూ కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్-టీచింగ్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలని, వెంటనే వేతనాలు పెంచాలని, కేజీబీవీల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, వర్కర్లకు వీక్లీ ఆఫ్ అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. మృతి చెందిన కేజీబీవీ వర్కర్స్కు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. ఖాళీలను భర్తీ చేయాలి, వీక్లీ ఆఫ్‌లు అమలు చేయాలి, వంట పాత్రలను తగినన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమములో, సునీత,లక్ష్మి, వీరమ్మ,సరోజ, గీత, శశికళ, పద్మమ్మ, శ్రీదేవి,యశోద,రాధా, గీత, అరుణ,రాధా,కమలమ్మ,కళావతి పాల్గొన్నారు.

